

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
# వార్త

## మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కమీషనర్ వై.ఓ. నందన్



**నెల్లూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు నగరంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నెల్లూరు నగర పాలక సంస్థ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన వై.ఓ.నందన్. కమీషనర్ నందన్ ను అభినందించి, నెల్లూరు నగర అభివృద్ధికి కృషి చేయాలని సూచించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి.

## కండలేరులో 45.466 టీయంసీల నీటిమట్టం



**రాపూరు, ఏప్రిల్27 ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జళాశయం లో ఆదివారం ఉదయం నాటికి జళాశయం లో 45.466 టీయంసీల నిటిమట్టం నమెదు అయినట్లు కండలేరు ఎఇ తిరుమలయ్య తెలిపారు. జళాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 345 క్యూసెక్కులు, లో లేవల్ స్యూయిస్ ద్వారా 50 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 30 క్యూసెక్కుల చోప్పున మొత్తం 425 క్యూసెక్కులు అవుట్ ప్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

# కలెక్టర్ చొరవ, కృషితో ప్రగతి పథంలో నెల్లూరు జిల్లా

**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు అయింది. ప్రభుత్వం జిల్లా యంత్రాంగాన్ని యువశక్తితో నింపింది. యువ ఐఏఎస్ అధికారి ఓ. ఆనంద్‌ని ప్రభుత్వం కలెక్టర్ గా నియమించింది. జూలై నెలలో ఆయన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు సహకారంగా యువ ఐఏఎస్‌లు కార్తీక్ జాయింట్ కలెక్టర్‌గా, సూర్య తేజ మున్సిపల్ కమిషనర్‌గా, శ్రీపూజను కందుకూరు సబ్ కలెక్టర్‌గా, నెల్లూరు, కావలి, ఆత్మకూరులకు యువ ఆర్డిఓలను ప్రభుత్వం నియమించింది. అయితే కమిషనర్ సూర్యతేజ ఇటీవల బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో అడిషనల్ కమిషనర్, యువకుడైన అనుభవజ్ఞులైన నందన్ ను పూర్తి అదనపు బాధ్యతలతో కమిషనర్‌గా నియమించారు. సౌమ్యుడు, మృదుస్వభావి,అయిన కలెక్టర్ ఆనంద్ తానోచ్చక ఇతరులను నొప్పించకుండా పరిపాలనను గాడిలో పెట్టారు. తనదైన శైలిలో చిన్నా ,పెద్ద, తేడా లేకుండా అందరితోనూ కలుపు గోలుగా ఉంటూ జిల్లా యంత్రాంగాన్ని నడిపిస్తున్నారు. అవసరమైతే కోరడాను కూడా ఝులిపిస్తున్నారు. పనిచేయక పోయినా, అవినీతికి పాల్పడినా, కొంతమంది పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ, హౌసింగ్, రెవెన్యూ తదితర సిబ్బందిపై కూడా ఇప్పటికే వేటు వేశారు. పత్రికలలో గాని, చానళ్లలో కానీ వార్తలు వస్తే వెంటనే స్పందించి చర్య లు తీసుకుంటున్నారు. పరిపాలన, అభివృద్ధి ఏ కాదు సంక్షేమంపై కూడా పూర్తి దృష్టి సారిస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అన్ని అర్జీలను సత్వరమే పరిష్కరించి సంబంధిత అధికారులకు ఆదేశాలిస్తూ పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ప్రజా సమ స్యలను వింటూ వారితో మమేకమవుతున్నారు. ప్రతి సోమ వారం మండల స్థాయి, జిల్లా స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశిస్తున్నారు. అర్జిదారులకు త్రాగునీరు, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడంతో అర్జిదారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ఆర్థికంగా, విద్యాపరంగా, సామాజికంగా వెనుకబడిన యానా దుల సంక్షేమం పట్ల దృష్టి పెట్టారు. వారికి ఆధార్ కార్డులు ఇవ్వడానికి ప్రత్యేక డ్రైవులు చేపట్టారు. ఆధార్ కార్డులు లేకపోవడంతో వారికి ఏ సంక్షేమ పథకాలు అందడం లేదు. ఇప్పటికే కొన్ని మండలాలలో పూర్తి అయింది. జిల్లా అంతా దీనిని పూర్తి చేసి అత్యంత వెనుక బడిన వారైన యానాదులకు సంక్షేమ కార్యక్రమాలు అందించ దానికి కలెక్టర్ ప్రత్యేక కృషి చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా పేరుకుపోయిన నీటి పన్ను వసూళ్లపై రెవెన్యూ,సాగునీటి సంఘాలకు దిశానిర్దేశం చేస్తున్నారు. గ్రామాలలో శానిటేషన్ పై ఎంపీడీవోలు, గ్రామ కార్యదర్శులను అప్రమత్తం చేస్తున్నారు. స్వచ్ఛత స్వచ్ఛంద స్వచ్ఛ దివస్ కార్యక్రమాల్లో ముమ్మరంగా పాల్గొంటూ అవగాహన కల్పించే విధంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. ఉపాధి హామీలో జిల్లాలలో వేల ఇంకుడు గుంతలు త్రవుటకు ప్రణాళికలు తయారుచేసి ముమ్మరంగా చేపడుతున్నారు. అమృత ధార మిషన్ జల జీవనం మిషన్ పనులు ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవగా కృష్ణా జలాలు సోమశిలకు రావడంతో నీరు పంటలకు అందించడం ద్వారా మంచి దిగుబడులు వచ్చాయి. దాదాపు 300 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి లక్ష టన్నుల ధాన్యం రైతుల నుండి కొనుగోలు చేసి 24 గంటల నుండి 48 గంటల లోపు రైతుల ఖాతాలలో జమ చేయించారు. పారిశ్రామిక ప్రగతికి అను కూలంగా పరిశ్రమలు, ఎంఎస్ఎంఈ యూనిట్లు వేగవంతం చేశారు.



జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

వీటన్నింటికీ తోడుగా దగదర్తి ఎయిర్ పోర్టు, రామాయపట్నం పోర్టు, బిపిసిఎల్, అనుబంధ పరిశ్రమలకు ఏర్పాటు చేసి ఉపాధి కల్పనకు కృషి చేస్తున్నారు. ప్రతి సమస్యను ఎంతో చాక చక్యముతో పరిష్కరించుకొనుచూ ముందుకు సాగడం, ప్రజాసమస్యలను చిత్తశుద్ధితో తీర్చడానికి తన వంతు కృషి జరపడం ఎంతో ఆనందంగా ఉందనీ జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా లోని వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం ద్వారా, బిసి కార్పొరేషన్ ద్వారా, స్వయం ఉపాధి పథకం క్రింద 1328 లబ్దిదారులకు 25 కోట్లు, ఎస్సి కార్పొరేషన్ ద్వారా 1240 మందికి 52 కోట్లు స్వయం ఉపాధి పథకం కింద అందించడానికి దంఖాస్తులు కోరారు. వాటిని దళారుల ప్రమేయం లేకుండా అం దించడానికి పటిష్టంగా వ్యవహరస్తున్నారు. జనరిక్ మెడికల్స్ 27 మంది లబ్ది దారులకు 2.16 కోట్లు కేటాయించారు. ఈబిసి 105 మంది అబ్ది దారులకు 1.58 కోట్లు, జనరిక్ మెడికల్స్‌కు 1.20 దారులకు రజక కార్పొరేషన్ ద్వారా 156 మంది లబ్ది దారులకు 2.43 కోట్లు జనరిక్ మెడికల్స్ ద్వారా 23 మంది అబ్దిదారులకు 124 కోట్లు కేటాయించారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా 47 మంది లబ్ది దారులకు 0.71 కోట్లు, జనరిక్ మెడికల్స్ ద్వారా 7 మంది లబ్ది దారులకు 0.56 కోట్లు కేటా ముంచారు. క్షత్రియ కార్పొరేషన్ ద్వారా. 6 మంది లబ్ధి దారులకు 0.10 కోట్లు. జనరిక్ మెడికల్స్ ద్వారా ఒక లబ్ది దారునికి 0.8 కోట్లు కేటాయించారు. బ్రా హ్మణ కార్పొరేషన్ ద్వారా 86 మంది లబ్ది దారులకు గాను 0.55 కోట్లు, జనరిక్ మెడికల్స్ క్రింద 7 మంది లబ్ది దా రులకు 6.56 కట్టు కేటాయిం చారు. కాపు కార్ప రేషన్ ద్వా రా 231 మంది లబ్ధిదారులకు 7.75 కోట్లు కేటాయించ డమైనది. మేదర / కమ్మర ద్వారా 100 గ్రూపులలోని 300 మంది లబ్ది దారులకు 300 కోట్టు కెటాయించారని, మహాత్మ జ్యోతి రావు పూలే 199వ జయంతి సందర్భంగా 500 మంది లబ్ది దారులకు 1114 కోట మంజూరు చేశారు. వెనుకబడినా తరగతులకు చెందిన 357 మంది లబ్దిదారులకు 8.30 కోట్లు, ఆర్థికముగా వెనుకబడిన తరగతులకు చెందిన 75 మంది లబ్ధి దారులకు 1.63 కోట్లు, కాపు కార్పొరేషన్ ద్వారా 40 మంది లబ్ధిదారులకు 1.15 కోట్లు కేటాయించారు. జిల్లాలోని ఉన్న కార్పొరేషన్లలో సంక్షేమ ఫలాలు అందించడం. కలెక్టర్ పూర్తి స్థాయిలో ప్రభుత్వ అండదండలతో సంక్షేమ ఫలాలు అందించడంలో కృషి చేసి నట్లు సర్వత్రా అనందం వ్యక్తం కావడం, ఎంతో ఆనందంగా ఉంది. కలెక్టరేట్లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన దరఖాస్తుదారుల అసౌకర్యాలను గమనించి ప్రతి సోమవారం మధ్యాహ్న భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేయించడం పై సర్వత్ర కలెక్టర్ నిర్ణయం పై హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా కలెక్టరేట్లో ఎండ తీవ్రత వల్ల దాహార్తిని తెచ్చేందుకు డిఆర్‌డి ఏ పర్యవేక్షణలో ఒక చలి వేన్ద్ర ఏర్పాటు చేయించడం, కలెక్టర్ కార్యాలయం పై భాగం లో దెబ్బతిన్న పై కప్పులులకు మరమ్మత్తులు చేయించడం కలెక్టర్ పనితీరుకు నిదర్శనం. ఏది ఏమైనా కలెక్టర్ చొరవతో జిల్లా ప్రగతి బాటలో పయనిస్తుండడం ఎంతో అనందంగా ఉన్నదని పలువురు అధికారులు, ప్రజలు చర్చించుకోవడం గమనార్హం.

## మధుసూధన్ కుటుంబానికి అండగా ఉంటాం

### పదిలక్షల చెక్కును అందచేసిన ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీ



**కావలి, ఏప్రిల్27 ప్రభాతవార్త** కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రవాద ఘటనలో మృతిచెందిన మధుసూధన్ కుటుంబానికి అండగా ఉంటామని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్రలు తెలిపారు. ఆదివారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డితో కలిసి మధుసూధన్ కుటుంబసభ్యులను పరామర్శించారు. మధుసూధన్ చిత్రపటానికి నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున 10లక్షల రూపాయల చెక్కును మధుసూధన్ కుటుంబానికి అందచేశారు. ఈ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడారు. దేశంలో ఉగ్రవాదచర్య జరగడం చాలా దురదృష్టకరమన్నారు. కేంద్రప్రభుత్వం తరఫున వారికి అందాల్సిన సదుపాయాలు అందచేస్తామన్నారు. అవసరమైతే కుటుంబంలో ఒకరికి కేంద్రప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా కృషిచేస్తామన్నారు. దేశప్రధాని నరేంద్ర మోడి తీసుకునే నిర్ణయాలకు మేమంతా కట్టుబడి ఉన్నామన్నారు. దేశంలో ఉగ్రవాదాన్ని ఏరిపారేస్తామన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ బీద రవిచంద్రలు మాట్లాడుతూ పాకిస్తాన్ చర్యలను ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఎదుర్కొందామన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేసేందుకు భారతదేశం ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. మధుసూధన్ కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నామన్నారు. రాష్ట్రప్రభుత్వం తరఫున 10లక్షల చెక్కును అందచేశామన్నారు. కనిపెంచిన తల్లిదండ్రులకు వృద్ధాప్యంలో చేదోడుగా ఉండాలని విదేశాల్లో ఉన్నత కొలువులను సైతం వదులుకుని వచ్చిన మధుసూధన్ ముష్కరులబారినపడి ప్రాణాలు కోల్పోవడం మనసును కలిచివేస్తుందన్నారు. మధుసూధన్‌రావు కుటుంబసభ్యుల ఆలోచనలను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల దృష్టికి తీసుకువెళతామన్నారు. వారికి న్యాయంజరిగేలా కృషిచేస్తామని హామీ ఇచ్చారు. నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, బిజెపి, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదరికం లేని సమాజం కోసం మార్గదర్శి బంగారు కుటుంబంలో భాగస్వాములు కండి : కలెక్టర్ ఆనంద్ పిలుపు



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 27, ప్రభతవార్త** పేదరికం లేని సమాజం కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రూపొందించిన మార్గదర్శి బంగారు కుటుంబం పథకంలో ఆసక్తి ఉన్నవారు స్వచ్ఛందంగా భాగస్వాములు కావచ్చని జిల్లా కలెక్టర్ ఆనంద్ అన్నారు. ఆదివారం ఆయన మార్గదర్శి బంగారు కుటుంబం పథకం గురించి టెలి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులలో అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు ఒక లక్ష కుటుంబాలు పి4లో సహాయం అవసరం ఉన్న కుటుంబాలుగా గుర్తించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, పారిశ్రామికవేత్తలు, ధనికులు, సేవా భావం కలిగిన వారు ఈ పథకంలో స్వచ్ఛందంగా భాగస్వాములు కావచ్చని కలెక్టర్ అన్నారు. జిల్లాలో ప్రతి శాఖ కనీసం 10 మందిని మార్గదర్శి బంగారు కుటుంబం పథకంలో పేదవారికి సహకారం అందించే విధంగా భాగస్వాములయ్యేటట్లు అవగాహన కల్పించాలన్నారు. ఎవరినీ బలవంతంగా ఈ పథకంలో చేర్చవద్దని, ఇది కేవలం స్వచ్ఛంద పథకమేననిఅన్నారు. పేద కుటుంబాలను పేదరికం నుండి బయటకు తీసుకురావడానికి ఆ కుటుంబాలను దత్తత తీసుకోవడం, వారికి మార్గదర్శకులుగా ఆర్థిక సహకారం అందించడం సంపద, ఆరోగ్యం సృష్టించటం ద్వారా సంతోష్ ఆంధ్రప్రదేశ్ చేయాలన్నారు. కుటుంబాలలో అవసరాలను గుర్తించి సహకారం అందించటం, వ్యాపార రుణాలు ఇప్పించటం, యువతకు కెరీర్ గైడెన్స్ అందించడం, కుటుంబాలలో, గ్రామాలలో, సమాజంలో అవసరాలను గుర్తించి ఆర్థిక సహాయం అందించటం ద్వారా సమస్యలను పరిష్కరించడం,వారితో అనుబంధం పెంపొందించుకోవడం ద్వారా సేవలందించవచ్చు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు ఈ పథకంలో అవకాశం, ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ పేదరిక నిర్మూలనలో బాగా స్వాములు అయి పేదరికం లేని జిల్లాగా మార్చాలన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య

**నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** కుటుంబ కలహాల నేపథ్యంలో ఒక ఆడిటర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన నెల్లూరు నగరంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే... స్థానిక వనంతోపు సెంటర్ కు చెందిన గిరిబాబు(50) ప్రైవేట్ ఆడిటర్‌గా పనిచేస్తున్నాను. ఇతనికి ఇద్దరు కుమారులు. కుటుంబ కలహాల నేపథ్యంలో ఆదివారం ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. గమనించిన కుటుంబ సభ్యులు ఆయన్ను సమీపంలోని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న వేదయపాలెం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి

**నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** గుర్తుతెలియని వ్యక్తి హనుమాన్ ఆస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన నెల్లూరులో ఆదివారం చోటు చేసుకుంది. సుమారు 45 ఏళ్ల వయసు కలిగిన వ్యక్తి స్థానిక జెడ్పీ కాలనీ మూడవ వీధిలో అనుమాన్ ఆస్పద స్థితిలో మృతి చెంది ఉండడాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న దర్గామిట్ట పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

# దివ్యాంగుల బాధలను చూసి చలించిపోయా..!





**కావలి, ఏప్రిల్27 ప్రభాతవార్త** దివ్యాంగుల బాధలను చూసి చలించిపోయానని, వారి అభివృద్ధికి పాటుపడాలన్న సంకల్పంతో ఎలక్ట్రానిక్ ట్రైసైకిల్స్ అందచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టానని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. కావలి మినీస్టేడియంలో ఆదివారం విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దివ్యాంగుల ట్రైసైకిల్స్ శిబిరాన్ని వేమిరెడ్డి ప్రారంభించారు. ఎలక్ట్రానిక్ ట్రైసైకిల్స్ దివ్యాంగులకు అందచేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడారు. దివ్యాంగులకు కదలిక ముఖ్యమని, వారి ఆత్మస్థైర్యం కోల్పోకుండా చేయడంకోసం ట్రైసైకిల్స్ అందచేయడం జరిగిందన్నారు. ఉదయగిరితో ఈ కార్యక్రమం ప్రారంభమైందన్నారు. ప్రస్తుతం కావలిలో చేపట్టామన్నారు. ఇప్పటివరకు దాదాపు 850 ట్రైసైకిల్స్‌ను దివ్యాంగులకు అందచేశామన్నారు. వీటిని అందచేయడమే కాకుండా మెయిన్‌టెనెన్స్ కూడా విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోనే చేపడతామన్నారు. దివ్యాంగులు జాగ్రత్తగా వీటిని నడపాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం లోనే తనకెంతో ఆనందంగా ఉందన్నారు. అందుకే పట్టుదలతో ఈ కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. మరిన్ని ప్రజా ప్రయోజనాల కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేల సహకారంతోనే తాను ఇలాంటి కార్యక్రమాలు చేయగలుగుతున్నానన్నారు. వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో



దివ్యాంగులకు ట్రైసైకిళ్లు అందించే కార్యక్రమం నిర్వహించడం ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికే దక్కుతుందన్నారు. తాను రాజకీయాల్లోకి రాకముందునుంచే వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రజాసేవ చేస్తున్నా నన్నారు. టిటిడి బోర్డుమెంబరు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతరెడ్డిని కలిసి బిట్రగుంట వెంకటేశ్వర స్వామి కోనేరును బాగుచేయాలని కోరడం జరిగిందన్నారు. దానికి వేమిరెడ్డి దంపతులు అంగీకరించి 2కోట్ల రూపాయలతో కోనేరును బాగుచేసేందుకు హామీ ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నానన్నారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడుతూ జీవితంలో అందరూ డబ్బు సంపాదిస్తారని, కొద్దిమందికి మాత్రమే ప్రజలకు పంచే మంచి మనసు ఉంటుందన్నారు. నిజమైన నీతిమంతుడు, నిజమైన సేవాతత్పరుడు, సంపాదించిన డబ్బులో కొంతభాగం దేవుడికి ఇవ్వడంతోపాటు ప్రజలకు సేవచేస్తూ వేమిరెడ్డి గొప్పవారిగా నిలిచారన్నారు. ప్రతి ఒక్కరూ డబ్బువెంట పడతారని, డబ్బు బాగా సంపాదించి ధనవంతులౌతారన్నారు. అయితే, మంచివాడు అనిపించుకోవడం అందరికి సాధ్యపడదన్నారు. ఇటువంటి పరిస్థితులలో మానవసేవే మాధవసేవ అని తలచి జిల్లా వ్యాప్తంగా వాటర్‌ప్లాంట్ ఏర్పాటుచేసిన వ్యక్తి మన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నెల్లూరు పార్లమెంట్ పరిధిలో అన్ని నియోజకవర్గాల్లో దివ్యాంగులను గుర్తించి దాదాపు 40వేల రూపాయలు విలువచేసే ఎలక్ట్రిక్ ట్రైసైకిల్స్‌ను అందించడం వేమిరెడ్డి దాతృత్వానికి, గొప్ప మనసుకు నిదర్శనమన్నారు. అందుకే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వేమిరెడ్డి సేవలను గుర్తించి ఆయన సేవలు పార్టీకి అవసరమని భావించి టిడిపిలోకి ఆహ్వానించారన్నారు. వేమిరెడ్డి నాయకత్వంలో నెల్లూరుజిల్లాలో నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగుతూన్నరని తెలిపారు. ఈ సందర్భంగా కావలి నియోజకవర్గ ప్రజల తరఫున వేమిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. దివ్యాంగులను ఈ నేతలు పేరుపేరునా పలకరించి వారిలో ఆనందాన్ని చవిచూశారు. నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, బిజెపి జిల్లా అద్యక్షులు వంశీధర్‌రెడ్డి, బిజెపి రాష్ట్రనేత కందుకూరి వెంకటసత్యనారాయణ, జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి అళహరి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కావలి అభివృద్ధికి వేమిరెడ్డి సహకారం మరువలేనిది : ఎమ్మెల్యే





**కావలి, ఏప్రిల్27 ప్రభాతవార్త** కావలి అభివృద్ధికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అందిస్తున్న సహకారం మరువలేనిదని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం కావలి పట్టణంలోని మినీస్టేడియంలో టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఆత్మీయసమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కావలి నియోజకవర్గం జనసేనపార్టీ ఇన్‌చార్జి అళహరి సుధాకర్, బిజెపి కావలి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ సివిసి సత్యం, బిజెపి జిల్లా అద్యక్షులు వంశీధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు. బుడమగుంట మీదుగా జగనన్న కాలనీవైపు ముసునూరులో పమిడి కాలేజ్‌స్కూల్ దగ్గర హైవే ఎక్కేలా కావలి బైపాస్‌కు, కావలి ట్రంకురోడ్డు విస్తరణకు ఎంపి వేమిరెడ్డి కృషిచేయడం జరిగిందన్నారు. అతిపెద్ద బిపిసిఎల్ పరిశ్రమ రావడానికి కృషిచేసిందికూడా ఎంపి వేమిరెడ్డి అన్నారు. కావలి ట్రంకురోడ్డు విస్తరణలో డ్రైన్ టూ డ్రైన్‌కి 17 కోట్లరూపాయలు మంజూరు అయ్యి టెండర్ దశలో ఉన్నాయన్నారు. బైపాస్‌కోసం అధికారులు వచ్చి పరిశీలించడం జరిగిందన్నారు. త్వరలోనే బైపాస్ కూడా మంజూరు కాబోతుందన్నారు. అల్లూరు ప్రాంతంలో కూడా బైపాస్ రావాల్సిన అవసరం ఉందన్నారు. అల్లూరుకు ఆ రోడ్డుకూడా వేస్తే మన కావలిలో ఇక రోడ్లపరంగా ప్రజలకు ఏ రకమైన అసౌకర్యం జరగకుండా ఉంటుందన్నారు. అల్లూరు నగర పంచాయితీకి సెంటర్‌లైటింగ్ కూడా ఎంపి చొరవతో మంజూరు కావడం జరిగిందన్నారు. ఆగిపోయిన దామవరం ఎయిర్‌పోర్టు భూసేకరణ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. 30 కోట్లరూపాయలు విడుదల చేయడం జరిగిందన్నారు. బిట్రగుంట రైల్వే అభివృద్ధికి కూడా కృషిచేస్తామన్నారు. మల్టీమోడల్ లాజిస్టిక్ పార్క్‌ను ఇక్కడ పెడితే పదివేలమందికి ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశం ఉందన్నారు. తాను ముఖ్యమంత్రికి నివేదికలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావులతో కలిసి తప్పకుండా అతి త్వరలో బిట్రగుంటకు కూడా ఒక శుభవార్తను అందించే కార్యక్రమానికి నాంది పలకబోతున్నామన్నారు. ఇద్దరి ధ్యేయం ఒకటేనని ఈ కావలిని అభివృద్ధి చేయడమేనన్నారు. అది నిరంతరం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యేగా పదినెలల కాలం పూర్తయిందన్నారు. కార్యకర్తల జీవితాల్లో వెలుగులు నింపడానికి వారి సంక్షేమానికి త్వరలో ఒక కార్యాచరణ చేపట్టి సహకారాలు అందిస్తామని తెలిపారు. కావలి గడ్డమీద చేసే ప్రతి పని బిజెపి, జనసేన, తెలుగుదేశం కార్యకర్తలకు నచ్చేలా చూస్తానని తెలిపారు. కావలిని కనకపట్నం చేయడమే తన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ఆత్మీయ సమావేశంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ ఆత్మీయ సమావేశంలో ఎంపి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, నుడా ఛైర్మన్‌లను టిడిపి కార్యకర్తలు గజమాలతో ఘనంగా సత్కరించారు.



## కళ్యాణ మహోత్సవాలకి మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ఆహ్వానం

### కార్యనిర్వహణ అధికారి సుబ్బారావు



**నెల్లూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త-వైద్యం :** అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామి వారి దేవస్థానం లో జరిగే దివ్య కళ్యాణ మహోత్సవాల ఆహ్వాన పత్రికను దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి సుబ్బారావు, సిబ్బంది ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ భక్తులకు స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం జరిపేందుకు అన్ని రకాల సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేయడం దేవస్థానం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి అనుగ్రహం పొందాలని మంత్రి ఆనం కోరారు. స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవం కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు దేవాదాయ శాఖ అధికారులు, దేవస్థానం సిబ్బంది కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## సలఫి వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ఒడుగుల కార్యక్రమం

**కావలిరూరల్, ఏప్రిల్27 ప్రభాతవార్త :** సలఫి వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పి.ఇర్ఫాన్, కార్యదర్శి ఎస్కె.ఇర్ఫాన్‌ల ఆధ్వర్యంలో ఆదివారం కావలి పట్టణంలోని షాదీమంజిల్ నందు ఉచిత ఒడుగుల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 35 మంది పేద పిల్లలకు ఉచి తంగా ఒడుగులుచేసి ఉచితంగా మందుల తోపా టు, పౌష్టికాహారాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు పి.ఇర్ఫాన్, కార్యదర్శి ఎస్కె.ఇర్ఫాన్‌లు మాట్లాడారు. పేదపిల్లలకు ఉచితంగా ఒడుగుల కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతో షంగా ఉందని తెలియచేశారు. ఈ కార్యక్రమానికి షాదీమంజిల్‌ను ఉచితంగా ఇచ్చి సహాయం చేసిన మొగల్ రహీంబేగ్‌కు సహకరించిన ఎస్కె.సోఫాబాబు, ఎస్కె.మస్తాన్‌వలి, ఎస్కె.రిజ్వాన్, పి.అంజాద్‌ఖాన్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సలఫి వెల్ఫేర్ చారిటబుల్‌ట్రస్ట్ గౌరవ అద్యక్షు లుగా అహ్లెహదీస్ జమాత్ పట్టణ సెక్రటరి షేక్.జమీర్, వైస్‌ప్రెసిడెంట్ షేక్.అబూసులేమాన్, చారిటబు ల్‌ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఇందుకూరుపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండల కేంద్రమైన ఇందుకూరుపేటలో మాగుంట కోటారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1992- 93 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పముజుల రవి, అమర్నాథ్, రఫీ, ముంగర గోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా 30 సంవత్సరాల నాటి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అప్పటి అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. పాఠశాల వాచ్‌మెన్ అప్పటి పూర్వ విద్యార్థులు ఇద్దరికి ఆర్థిక సహాయం అందజేశారు. ఉద్యోగరీత్యా సుదూర ప్రాంతాలలో స్థిరపడిన వారు కూడా ఈ ఆత్మీయ సమావేశానికి రావడం ఎంతో ఆనందంగా ఉందని సమావేశ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## నా స్థలం నాకు ఇప్పించండి



**తోటపల్లిగూడూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** గత 70 సంవత్సరాలుగా తోటపల్లిగూడూరు మండలం కృష్ణారెడ్డిపల్లిలోని కోవేరపాలెం గ్రామానికి వెళ్లే కూడలిలో టిఫిన్ అంగడి పెట్టుకుని జీవనం సాగిస్తున్నానని ఏసుదాసు తెలిపారు. అయితే గత కొంతకాలం క్రితం అదే గ్రామానికి చెందిన కొంతమంది దౌర్జన్యం చేసి తన టిఫిన్ అంగడిని కూలగొట్టారని ఆయన తెలిపారు. అప్పుడు ఆర్అండ్‌బి అధికారులకు పోలీసులకు సమాచారం ఇచ్చిన తనకు న్యాయం జరగలేదని ఆయన తెలిపారు. తరువాత సీపీఎం పార్టీ నాయకులను సంప్రదించగా వారు యేసుదాసు న్యాయం చేస్తామని తెలిపే కొంతకాలం తర్వాత గతంలో ఎక్కడైతే అంగడి ఉండిందో అక్కడే అంగడి ఏర్పాటు చేయడం జరిగింది. ఏసుదాసు పెట్టుకున్న టిఫిన్ సెంటర్ సజావుగా జరుగుతున్న సమయంలో శనివారం అర్ధరాత్రి మరలా అంగడిని కూలగొట్టి అందులో ఉన్న సామాన్లు కరెంటు మీటర్‌తో సహా ఎత్తుకు వెళ్లారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా జరిగిందని మరలా సీపీఎం పార్టీ నాయకులు వెళ్లి వేడుకోగా వారు స్పందించి కృష్ణపట్నం సీఐ రవి నాయక్‌ను కలిసి జరిగిన విషయం ఆయనకు చెప్పామని ఆయన స్పందించి త్వరలో వారికి న్యాయం చేస్తానని సీపీఎం పార్టీ నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, చౌరీ రాజా, ఆ గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ రేంజ్ అధికారుల తనిఖీల్లో భాగంగా ముగ్గురు వ్యక్తులు అరెస్టు

**ఉదయగిరి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గ పరిధిలో ఆదివారం దుత్తలూరు మండల పరిధిలో నందిపాడు సమీపంలో అటవీ అధికారులు రోజువారి వాహనాలు తనిఖీల్లో భాగంగా ముగ్గురు వ్యక్తులు ఆటోలో వరాహం (పంది) మృతదేహాన్ని తరలిస్తుండగా వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. ఉదయగిరి మండలం దాసరపల్లి గ్రామ శివారు ప్రాంతంలోని పంట పొలాల్లో కరెంటు అమర్చి వరాహాన్ని చంపారన్నారు. పట్టుబడిన వరాహ మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి ఖననం చేసినట్లు ఎఫ్ఆర్ఓ బీఎస్ కుమార్ రాజా తెలిపారు. ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి ఆటోని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో మురళి, ఎఫ్‌బీఓలు ప్రసాద్, ఓం ప్రకాష్, ఫారెస్ట్ రేంజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా మానవహారం



**ఇందుకూరుపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలంలోని మైపాడు గ్రామంలో యువత ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు మైపాడులో మానవహారం చేపట్టి దాడిలో మృతి చెందిన మృతులకు సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పహల్గాం దాడి కేవలం 27 మందిపై జరిగిన దాడి కాదని భారతదేశంలోని 140 కోట్ల మంది పౌరసత్వంపై జరిగిన దాడిగా వారు అభివర్ణించారు. మోదీ వెంట భారతదేశంలోని ప్రతి పౌరుడు ఉన్నాడని, ప్రధాని ఏ నిర్ణయం తీసుకున్న దేశ ప్రజలు కట్టుబడి ఉన్నారని అన్నారు. ఇటువంటి ఉగ్ర చర్యలు పునరావృతం కాకుండా పటిష్టమైన పాక్‌పై తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైపాడు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడులకు నిరసన




**సీతారామపురం ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** కాశ్మీర్‌లోని పహల్గాంలో భారతీయులపై పాకిస్థాన్ ఉగ్రవాదులు చేసిన దాడికి నిరసనగా సీతారామపురం నాయకులు పార్టీలకు అతీతంగా బస్టాండ్ కూడలి వద్ద కోవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కో ఆర్డినేటర్ చింతల శ్రీను మాట్లాడుతు కాశ్మీర్ పహల్గాం పర్యటాకులపై జరిగిన దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదులు విచక్షణా రహితంగా అమాయకులైన పర్యాటకులను చంపడం మానవత్వానికి తీరని మచ్చ అని వారు పేర్కొన్నారు. ఉగ్రవాద నిర్మూలనకుకేంద్ర ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయానికైనా భారతీయులుగా తామందరం కట్టుబడి ఉంటు తమదైన మద్దతును తెలుపుతున్నామని అన్నారు. ప్రభుత్వాలు తీసుకునే ఏ నిర్ణయానికైనా కూటమి నాయకులు పూర్తి మద్దతు ఇస్తుందని అన్నారు. దాడి చేసిన టెర్రరిస్టులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు. టెర్రిస్టు దాడులలో మృతి చెందిన మృతులకు శ్రద్ధాంజలి ఘటించి కోవ్వొత్తుల ర్యా లీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో దళితనాయకుడు కలివెల ఎలిషకుమార్, టిడిపినాయకులు వెంగళశెట్టి వెంకటేశ్వర్లు, గాజులపల్లి చంద్రారెడ్డి, సింగాల నాగేష్‌యాదవ్, ఎడమ ప్రవీణ్, పసుపులేటి వికాస్ బాబు, పిడుగు రమేష్, కరుణాకర్‌రెడ్డి, మండల జనసేన నాయకుడు బోగినేని కాశిరత్తయ్య, నేలటూరు జాషువా, రిటైడ్ ఆర్మీ జవాన్ సుబ్బారావు, తదితరులు పాల్గోన్నారు.

## మే2న ఉదయగిరిలో ఉచిత చిత్రకళ తరగతులు ప్రారంభం

**ఉదయగిరి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** మే 2వ తేదీ నుంచి ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉచిత చిత్రకళ తరగతులు ప్రారంభిస్తున్నట్లు ఏపీఎస్ఆర్టీసీ డిపో కండక్టర్ ప్రముఖ చిత్రకారుడు సుదర్శన్ తెలిపారు. విద్యార్థులు తల్లి దండ్రులతో సమావేశం నిర్వహించే ఆసక్తి గల వారు వివరాలు సేకరించి తరగతులు ప్రారంభిస్తామన్నారు. ఈ ఉచిత చిత్రకళ తరగతులకు దాతలు ఉచితంగా మెటీరియల్ అందజేస్తామన్నారు.

## ఉదయగిరిలో రెండు రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు



**ఉయగిరి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** ఉదయగిరి ఆర్టీసీ డిపో ఎందుట ఈనెల 28,29వ తేదీలలో రిలే నిరాహార దీక్షలు చేపట్టినట్లు నేషనల్ మజ్దూర్ యూనిట్ అసోసియేషన్ ఏపీ పీటీడీ తెలిపారు. ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారానికి రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ రిలే నిరాహార దీక్షలకు ప్రతి ఒక్కరూ రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ యూనియన్ నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి వేసవి విజ్ఞాన శిబిరం

**వింజమూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** వింజమూరులోని శాఖ గ్రంధాలయం ఆధ్వర్యంలో 40 రోజుల వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించబడుతుందని గ్రంధాలయ అధికారి జ్యోతి కొండయ్య తెలిపారు. గ్రంధాలయ ఆధ్వర్యంలో చిన్నారులకు పలు అంశాలపై శిక్షణ ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు. చిన్నారులకు పుస్తక పఠనం, కథ చెప్పించడం, చదివించడం, పుస్తక సమీక్ష, చిత్రలేఖన పేపర్, ఆర్ట్స్, స్పోకెన్ ఇంగ్లీష్, సులభగణితం, చదరంగం, కార్యమ్, యోగా, డాన్స్ తదితర అంశాలపై ఈ శిబిరంలో శిక్షణ ఇవ్వబడుతుందని కావున పాఠశాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాల్సిందిగా ఆయన కోరారు.

## గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశ పరీక్ష



**అల్లూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** అల్లూరు ఆర్ డి ఆర్ కాలనీ లోని గురుకుల పాఠశాల (నార్త్ ఆములూరు) లో 2024-25 విద్యా సంవత్సరనికి సంబంధించిన 5వ తరగతి అడ్మిషన్ ప్రక్రియలో భాగంగా ఆదివారం నిర్వహించిన ఎం జె పి ఏ పి. ఫిఫ్త్ క్లాస్ సెట్ ను ఎం జె పి గురుకుల పాఠశాలలో సజవుగా నిర్వహించారు పరీక్షకు 95 శాతం విద్యార్థులు హాజరయ్యారు విద్యార్థులుకు ఎండ తీవ్రత ను దృష్టిలో పెట్టుకొని వైద్య సిబ్బందితో కూడిన ఒక బృందాన్ని అందుబాటులో ఉంచారు తల్లిదండ్రులకు సైతం షామినాలు ఏర్పాటు చేసి తాగునీటి వసతులు కల్పించారు పరీక్ష కేంద్రం వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు అనంతరం పదో తరగతి ఫలితాల్లో మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాల విభాగంలో ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థిని మరియు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కే.ఎల్. ప్రసన్న అభినందించారు .

## స్థానిక సంస్థలకు అధికారాలు బదలాయించాలి

**బిట్రగుంట ఏప్రిల్ 27(ప్రభాతవార్త) :** స్థానిక సంస్థలు ఆర్థిక అభివృద్ధిని సాధించడానికి సామాజిక న్యాయం కల్పించడానికి స్థానిక సంస్థలకు అధికారాలను వెంటనే బదలాయించాలని లోక్ సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం స్ఫూర్తితో స్థానిక సంస్థలకు దాఖలు పరిచిన 29 అంశాలను అలాగే మున్సిపాలిటీలకు దాఖలు పరిచిన 18 అంశాలను రాజ్యాంగంలో 73, 74 రాజ్యాంగ సవరణల ప్రకారం అధికారాలు హక్కులు నిధులు ఇవ్వాలని కోరారు. మహాత్మా గాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం సాధించాలంటే స్థానిక సంస్థల ప్రతినిధులను ప్రోత్సహించి వారిలో నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదాయంలో 50 శాతం స్థానిక సంస్థలకు కేటాయించి రాజకీయాలకు అతీతంగా గ్రామ స్వరాజ్య నిర్మాణానికి ప్రభుత్వాలు కృషి చేయాలని పేర్కొన్నారు.

## ఉగ్ర వాదాన్ని అంతమొందించాలి



**బిట్రగుంట ఏప్రిల్ 27 ప్రభాత వార్త:** భారతదేశంపై దూసుకొస్తున్న ఉగ్రవాదాన్ని పూర్తిగా అంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం కావలి డివిజన్ సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య డిమాండ్ చేశారు .మండల పార్టీ కార్యాలయం లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో అంగ బలం, అర్థబలం, సాయుధ సైన్య బలం కలిగి ఉండి కూడా ఉగ్రవాదాన్ని అణిచివేయడంలో కేంద్ర ప్రభుత్వం మెతక వైఖరి అవలంబిస్తుందని ఆరోపించారు. జమ్మూ కాశ్మీర్లో ఇటీవల జరిగిన ఉగ్రవాదుల దాడుల్లో చనిపోయిన కుటుంబాలకు ఆయన సానుభూతి తెలియజేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదాన్ని అణిచివేయడంలో ఇతర దేశాలు మద్దతు ఇస్తున్నందున ఇదే అదునుగా భావించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉగ్రవాదుల దాడుల్లో అసువులుబాసిన కుటుంబాలను పూర్తిస్థాయిలో ఆదుకోవాలని వారికి భరోసా ఇవ్వాలని కోరారు. పర్యాటక కేంద్రాలవద్ద, ముఖ్యమైన పట్టణాలు, ప్రదేశాలవద్ద కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. విలేకరుల సమావేశం లో సిఐటియు మండల కార్యదర్శి చల్లా. నరహరి తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడికి నిరసగా రాపూరులో ముస్లీం మైనారిటీస్ క్యాండిల్ ర్యాలీ




**రాపూరు, ఏప్రిల్27ప్రభాతవార్త :** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ రాపూరులో ముస్లీంలు ఆదివారం రాత్రి పెద్ద ఎత్తున క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక పెద్ద మసీదు నుండి ప్రార్థనల అనంతరం పెద్ద ఎత్తున ముస్లీంలు భారతదేశ జాతియ పతాకాన్ని చేపట్టి ఉగ్రవాదినికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అమాయకులపై ఉగ్రవాదులు చేసిన దాడికి ప్రతిగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో దేశంలోని ముస్లీంలు ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతుగా వుంటారని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. అమాయకులైన వారి ప్రాణాలను తీసిన పాకిస్తాన్ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రాపూరులోని ముస్లీంలు పాల్గోన్నారు.

## యూటిఎఫ్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ



**కావలిరూరల్, ఏప్రిల్27 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి ఐహెచ్ఎల్ ప్రసాద్ అధ్యక్షతన ఆదివారం కావలి డివిజన్‌లోని అన్ని మండలాల శాఖల బాధ్యులు, రాష్ట్ర, జిల్లాబాధ్యులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రశాంత భారతదేశంలో ఉగ్రవాదులు చేసిన ధమనకాండలో అమరులైన భారతమాత ముద్దుబిడ్డలకు ఆత్మశాంతి కలగాలని ఉగ్రవాదులను, మతోన్మాదులను కఠినంగా శిక్షించాలని భారతప్రభుత్వంను కోరుతూ కావలి పట్టణంలోని గాంధీవిగ్రహంవద్ద క్యాండిల్ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నెల్లూరుజిల్లా గౌరవ అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు, యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు బి.శ్రీదేవి, జిల్లా కుటుంబసంక్షేమ పథకం డైరక్టర్ సిఆర్ఎం లక్ష్మి, కావలి డివిజన్‌లోని అన్ని మండలాల యూటీఎఫ్ బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉలమా కమీటి ఆద్వర్యంలో ఉచితంగా ఒడుగుల కార్యక్రమం



**బుచ్చి ఏఫ్రిల్ 27 ప్రభాతవార్త :** బుచ్చి రెడ్డిపాళెం నగర పంచా యితీలోని ఉలమా కమీటి ఆద్వర్యంలో షాది మంజి ల్‌లో ముస్లీం సోద రులు చిన్నారులకు ఉచితంగా బడుగులు కార్యక్రమాన్ని నిర్వహించారు. బడు గులు చేయించుకున్న వారికి ఉచితంగా మందులను అందజేశారు. సామాజిక సేవలో భాగంగా తాము ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని మౌలానా అబ్దుల్ హామీద్ తెలిపారు. వైద్యులు మహమ్మద్ యూసఫ్, అబ్దుల్ సమద్ నజీర్, చిన్నారులకు ఒడుగులు చేయడం జరిగిందన్నారు. పేదవారికి తమ వంతు సాయం చేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు. రాబోయే రోజులలో మరెన్నో సేవా కార్యక్రమాలు చేసే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి తమకు సహకరించిన కమీటి సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## అన్ని శాఖల అధికారులు హాజరు తప్పనిసరి



కోవూరు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త : కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమంలో మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తహసీల్దార్ నిర్మలానందబాబా తెలిపారు. ఈ మేరకు ఆదివారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమానికి అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొంటే ప్రజల నుంచి వచ్చే అర్జీలకు తగు పరిష్కారం చూపే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి శాఖల అధికారి ఈ కార్యక్రమానికి తప్పక హాజరు కావాలన్నారు. ఈ గ్రీవెన్స్‌కు హాజరైన ప్రతి అర్జీదారునికి వారిచ్చే అర్జీని పీజీఆర్ఎస్ పోర్టల్‌లో నమోదు చేసి రసీదు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.

## నిరుపయోగంగా కియోస్కీలు



**కోవూరు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని రైతు భరోసా కేంద్రాల్లో గత ప్రభుత్వం లక్షలాది రూపాయలు వ్యయం చేసి కియోస్కీలను ఏర్పాటు చేసింది. అప్పట్లో కొంతకాలం పనిచేసిన ఇవి అనంతరం మరమ్మతులకు గురి కావడంతో మండలంలో ఉన్న 10 రైతుభరోసా కేంద్రాల్లో ఇవి ఉపయోగపడక నిరుపయోగంగా ఉన్నాయి. ప్రతి రైతు భరోసా కేంద్రంలో ఒక కియోస్కీని ఏర్పాటు చేసి వీటి ద్వారా రైతు తమకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు తదితర వాటిని నమోదు చేసే ప్రక్రియ ఉంది. కేవలం కొంతకాలం మాత్రం ఇవి రైతులకు ఉపయోగపడినా తర్వాత ఇవి ప్రతి రైతు భరోసా కేంద్రంలో దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు ఏ లక్ష్యంతో వీటిని ఆర్‌బీకేలో ఏర్పాటు చేశారో ఆ లక్ష్యం నెరవేరేలా చేయాలని రైతులు కోరుతున్నారు.

## వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు తప్పవు



**కోవూరు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** : రాష్ట్ర ప్రభుత్వం వేసవి సెలవులను విద్యార్థులకు ఇచ్చిందని, ఈ సమయంలో ప్రైవేట్ పాఠశాలలు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని మండల విద్యాశాఖ అధికారి రహీమ్ తలిపారు. కోవూరులోని మండల ప్రాథమిక విద్యా వనరుల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ జిల్లా విద్యాశాక ఇచ్చిన ఆదేశాల ప్రకారం వేసవి సెలవులు అయిన తర్వాతే తరగతులు నిర్వ హించుకోవాలని, అట్లు కాక ఈ సమయంలో విద్యార్థులను ఇబ్బంది పెట్టేలా తరగతులు నిర్వహిస్తే అటువంటి ప్రైవేట్ పాఠశాలలపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## జిల్లాలో ఏ-గ్రేడ్‌లో కోవూరు సామాజిక ఆరోగ్య కేంద్రం




కోవూరు సామాజిక ఆరోగ్య కేంద్రం (ఫైల్‌ఫొటో)

**కోవూరు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రం రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ముందంజలో ఉంది. ఈ ఆసుపత్రిలోడాక్టర్ వెంకటా చలపతి గౌడ్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఈ ఆరోగ్య కేంద్రం రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కాకుండా కాన్పులు, కుటుంబ నియంత్రణ, తదితర విభాగాల్లో మంచి పేరు రావడంతో గత2 సంవత్సరకాలంగా జిల్లాలోనే ఈ సామాజిక ఆరోగ్య కేంద్రం ఏ-గ్రేడ్‌లోనే ఉంది. క్రమం తప్పకుండా రోగులకు మెరుగైన వైద్యసేవలతో పాటు కాన్పులు, కుటుం బ నియంత్రణలో ప్రతి నెల ముందంజలోనే ఉన్నారు. రాష్ట్రంలో ఉన్న 180 సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో కోవూరు సామాజిక ఆరోగ్య కేంద్రం రోగులకు అందించే మెరుగైన సేవల్లో ఏ-గ్రేడ్‌లో ఉండడం గమనార్హం. ముఖ్యంగా ఈ ఆసుపత్రిలో గతంతో పోలిస్తే ప్రస్తుతం రోజే ఓపీకి వచ్చే రోగుల సంఖ్య నానాటికి పెరిగిపో తూనే ఉంది. ఆసుపత్రి పరిసరాలను కూడా పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేస్తూ మంచి ఫలితాలను అందిస్తున్నారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో ట్రైనీ డాక్టర్లు శిక్షణ కోసం ఇక్కడికి రావడంతో వారు కూడా ఈ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పలు విషయాలను నేర్చుకునేందుకు అవకాశం ఏర్పడింది. ప్రస్తుతం ఈ ఆస్పత్రుల్లో అన్ని విభాగాల్లో మంచి నైపుణ్యం కలిగిన వైద్యులు ఉండడం, దీనికి తోడు హెడ్‌నర్సు, నర్సులు, ఆరోగ్య సిబ్బంది సమిష్టిగా పనులు చేయడంతో ఈ ఆరోగ్య కేంద్రానికి మంచి పేరు రావడం జరిగింది. ముఖ్యంగా రాత్రి వేళల్లో సైతం ఈ సామాజిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన సేవలు అం దించడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఈ ఆసుపత్రికి వైద్యుల సంఖ్య మరికొంత పెంచేలా జిల్లా అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

### - సమిష్టి కృషితోనే ఏ-గ్రేడ్
### -డాక్టర్ వెంకటాచలపతి గౌడ్ఆసుపత్రి సూపరింటెండెంట్



కోవూరు సామాజిక ఆరోగ్య కేంద్రం తరచుగాజిల్లాలో ఏ-గ్రేడ్‌లో ఉండడమే కాకుండా రాష్ట్రంలోఏ-గ్రేడ్‌లో ఉండడం సమిష్టి కృషియేనని తెలిపారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం తమ ఆరోగ్య కేంద్రంలో రోగులకు సకాలంలో మెరుగైన వైద్యసేవలను జిల్లా అధికారుల సహకారంతో నర్సులు, వైద్యుల మెరుగైన సేవలు అందిస్తున్నారన్నారు. పారిశుధ్య సిబ్బంది వలన ఆసుపత్రి పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంటున్నాయన్నారు. కరోనా సమయంలో కూడా తమ కేంద్రంలో నర్సులు, వైద్యుల సహకారంతో మెరుగైన సేవలు కూడా అందించామన్నారు.

## రేపటి నుంచి గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలు

ఉలవపాడు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త ఉలవపాడు శాఖ గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు గ్రంధపాలకుడు దాసరి కోటేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రేపటి నుండి జూన్ 6వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం వేళలో శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ శిబిరంలో పుస్తక పఠనం, క్విజ్ ఆటల పోటీలు ఏర్పాటు చేస్తామని, తద్వారా విద్యార్థుల్లో ప్రతిభ వెలికి తీసేందుకు దోహదం చేస్తాయని చెప్పారు. ఈ విజ్ఞాన శిబిరానికి తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పంపించాలని కోరారు.

## నేడు పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న ఎంపీ వేమిరెడ్డి, మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే

**ఉలవపాడు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త** మండలంలో జరుగు పలు కార్యక్రమాల్లో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావులు పాల్గొననున్నట్లు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల మనేటికోట గ్రామ పంచాయతీ పరిధిలోని విద్యుత్ సబ్ స్టేషన్ శంకుస్థాపన చేయనున్నారు. అదే విధంగా 11గంటలకు బద్దిపూడి గ్రామపంచాయతీ లో వాటర్ ట్యాంకు, సీసీ రోడ్డు ఓపెనింగ్, తెలుగుదేశం పార్టీలో చేరికలు కార్యక్రమంలో పాల్గొంటారు.

## మత్స్యకారులకు అండ చంద్రబాబు



**తోటపల్లిగూడూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త** తోటపల్లిగూడూరు మండలంలోని కోడూరు పంచాయతీలో ఉన్న శ్రీ వెంకటేశ్వరపాలెం మత్స్యకార గ్రామంలో ఆదివారం మత్స్యకార భరోసా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులను తెలుగుదేశం పార్టీ పెట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు ఆదుకున్నది గతంలో ఎన్టీ రామారావు ఇప్పుడు చంద్రబాబు నాయుడు అని ఆయన గుర్తు చేశారు. అలాగే మత్స్యకారులకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన మత్స్యకారులను కోరారు. ఈ కూటమి ప్రభుత్వంలో మత్స్యకారులను ఎన్నో విధాలుగా ఉపయోగపడే విధంగా సబ్సిడీ లోన్లు అలాగే వేటకు వెళ్ళని టైంలో మత్స్యకార కుటుంబాలకు రూ.20వేల రూపాయలు భృతికింద ఇవ్వడం శుభసూచికమని ఆయన తెలిపారు. అలాగే ఇంకా మత్స్యకారులు ఎన్నో విధాలుగా ముందుగా వెళ్లేందుకు వారికి కోటప్ప ప్రభుత్వం ఎప్పటికి అండగా ఉంటుందని ముఖ్యంగా తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు నాయుడు మత్స్యకారులపై ప్రేమాభిమానాలు ఎక్కువగా చూపిస్తారని ఆయన తెలిపారు. మన జిల్లాకి మత్స్యకారులకు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దొరుకుతుందని ఆయన కొనియాడారు. మన సర్వేపల్లి నియోజకవర్గం గతంలో శాసనసభ్యుడిగా మంత్రిగా పని చేసిన కాకాణి గోవర్ధన్‌రెడ్డి మత్స్యకారులకు ఏమి చేయలేక మత్స్యకారులను ఇబ్బందులకు గురి చేశారని ఆయన గుర్తు చేశారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డి రెండో సారి ఎమ్మెల్యే అయిన నాటి నుండి పేద ప్రజల ఆస్తులు దోచుకోవడం ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై అక్రమ కేసులు పెట్టించి జైళ్లకు పంపడమే పనిగా పెట్టుకుని పాలన సాగించాలని ఆయన గుర్తు చేశారు. ప్రతి రోజు అధికారంలో ఉన్న అధికారంలో లేకపోయినా తనను తిట్టడమే పనిగా పెట్టుకుని రాజకీయాలు చేశాడని అలాంటి వ్యక్తి ఇప్పుడు పోలీసులకు కోర్టులకు భయపడి కనిపించకుండా పోయాడని సోమిరెడ్డి ఎద్దేవ చేశారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డి రాజకీయమంతా అవినీతి అక్రమాలు దౌర్జన్యాలుగా సాగిందని అలాంటి వ్యక్తిని ఓడించి తనను మంచి మెజార్టీతో గెలిపించినందుకు ప్రత్యేకించి కోడూరు పంచాయతీ మత్స్యకారుల ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వెంకటేశ్వరపాలెం యూత్ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం ఆవుల మునిరత్నం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. అనంతరం మత్స్యకార భరోసా చెక్కులను మత్స్యకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసు, నాగూరు, రామచంద్రయ్య, సూరి తదితరులు పాల్గొన్నారు.

## జన జాతరను తలపించిన దేవరపాలెం గ్రామం

### - 5 కోట్ల రూపాయల వ్యయంతో

### దేవరపాలెం నుండి తాటిపర్తి మెయిన్ రోడ్డు ప్రారంభోత్సవం



**నెల్లూరు రూరల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గం దేవరపాలెం గ్రామంలో 5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ములుమూడి, కందమూరు రోడ్డును ఆదివారం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ 303 అభివృద్ధి పనులు కార్యకర్తల చేత శంకుస్థాపనలో ప్రారంభోత్సవాలు చేయించడం గొప్ప విషయమన్నారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఒక మంచి ఎమ్మెల్యేని నెల్లూరు రూరల్ ప్రజలు గెలిపించారని అన్నారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి 2029లో కాబోయే శాసనసభ్యుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పొట్టేపాలెం, ములుమూడి కలుజు మీద బ్రిడ్జిలను నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో సాధిస్తామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు.

## పేదలకు సేవ చేస్తున్న డాక్టర్ పోకల రవి స్ఫూర్తి అభినందనీయం

### - కిషోర్ గునుకుల



**నెల్లూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త-వైద్యం** ప్రముఖ డాక్టర్ పోకల రవి డెల్టా హాస్పిటల్ అధినేత ఆధ్వర్యంలో 45 డివిజన్, జేమ్స్ గార్డెన్, నెల్లూరు సిటీ నందు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ పోకల రవి, డాక్టర్ పి సునీల్, డాక్టర్ కె భాస్కర్ డాక్టర్ ఎం బాల కృష్ణ, డాక్టర్ లావణ్య రెడ్డి, పేదలకు ఉచి తంగా పరీక్షలు నిర్వహించి, వైద్య సేవలు అందించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారి ఆహ్వానం మేరకు విచ్చేసిన జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గును కుల కిషోర్ వైద్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్‌తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, బలిజ సంక్షేమ నాయకుడు డాక్టర్ సుధా మాధవ్, బిస్ అధ్యక్షుడు అనిల్ కుమార్, ఏపీ కాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు, పామూరు మధుసూదన్, మునిశేఖర్, జనసేన సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకట సుబ్బారెడ్డిని పరామర్శించిన పర్వత రెడ్డి



**నెల్లూరు రూరల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త** నెల్లూరు 14 వ డివిజన్ బాలాజినగర్‌లో వైసిపి నాయకులు నెల్లూరు వెంకటసుబ్బారెడ్డిని వారిని వాసానికి వెళ్లి.. వైఎస్ఆర్సిపి నెలూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పరామర్శించారు. అనారోగ్య కారణాలతో బాధ పడుతున్న వెంకట సుబ్బారెడ్డి నీ ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని వారు త్వరగా కోలుకోవాలని చంద్రశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు.

## కావలి నియోజకవర్గ అభివృద్ధిప్రదాతను సత్కరించిన డాక్టర్ నాయుడు



**కావలిరూరల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త** కావలి ఉదయగిరి రోడ్డులోని మినీ స్టేడియం నందు కా వలి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ, జనసే నపార్టీ, భారతీయ జనతాపార్టీల నేతల ఆత్మీయ సమావేశం, విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ట్రైసైకిళ్ల పంపిణి కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గాన్ని అని విధాలా అభివృద్ధిపథంలో నడిపించేందుకు కృషిచేస్తున్న కావలి నియోజకవర్గ అభివృద్ధిప్రదాతలైన నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి, శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర, కావలి నియోజకవర్గ శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డిలను ప్రజావైద్యులు, కావలి మాజీ మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి వారికి పూలబొకేలను అంద చేసి, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం పలు విషయాలను చర్చించుకోవడం జరిగింది.

## హైందవ సమాజం జాగృతం కావాలి



**బుచ్చి ఏప్రిల్ 27 ప్రభాతవార్త** హైందవ సమాజం ఈరోజు చైతన్యం పొంది జాగృతం కావల సిన సమయం వచ్చిందని హిందూ చైతన్య వేదిక బుచ్చి ఖండ (బుచ్చి ,దగదర్థి, సంగం,కోవూరు) మండలాల కన్వీనర్లు పెట్లూరు కృష్ణయ్య తెలిపారు. స్థానిక ఎస్ఎస్ కళ్యాణ మండపంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసం గించారు. రాష్ట్ర వేదిక కన్వీనర్ జయరాం మాట్లాడుతు సమాజం ఎదుర్కుంటున్న అనేక సమస్యలు ప్రస్తావించారు. లవ్‌జిహాద్ వల్ల సమాజం ఎదుర్కునే సమస్యలు ప్రస్తావించారు. బుచ్చి ప్రముఖ డాక్టర్లు రాఘవరెడ్డి, ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ బాలు సుబ్బారావు, నేలనూతల శ్రీదర్, మరియు 150 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. మే 22న జరిగే హనుమాన్ శోభయాత్ర ( బైక్ ర్యాలీ) కార్యక్రమం విజయవంతం చేయడం కోసం ముఖ్య కార్యకర్తలు కృషి చేయాలని అనేక మందికి వివిధ కార్యక్రమాలను పర్యవేక్షణ కమిటిలు ఏర్పాటు చేశారు.

## ఇక మీరు ఎప్పుడు మారుతారు..!



**కోవూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** కోవూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీలుగా, కేడీలుగా అనుమానితులుగా రికార్డులకు ఎక్కిన వారు ఇకనైనా తమతీరు మార్చుకోవాలని కోవూరు ఎస్సై ఖాదర్‌బాషా సూచించారు. కోవూరులోని పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ఆదివారం ఉన్న తాధికారుల ఆదేశాల మేరకు రౌడీ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి కేసుల్లో నిందితులుగా నమోదైన వారు తమ తీరు మార్చుకుని సత్ప్రవర్తనతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు ఉన్నారు.

## అసంపూర్తిలో గ్రామ సచివాలయం

### - ఎప్పటికి పూర్తయ్యేనో.. గడ్డ కట్టిన సిమెంట్ బస్తాలు



**కోవూరు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** ప్రజలకు వారి ముంగిటికే వివిధ రకాల సేవలు అందించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం గ్రామ సచివాలయాల వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. కోవూరు మండలంలో మొత్తం 10 పంచాయతీలకు గానూ 16 సచివాలయాల భవనాలకు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. మొత్తం



మండలంలో 16 సచివాలయాలకు మంజూరైన కేవలం పడుగుపాడు, ఇనమడుగు, గుమ్మలదిబ్బ సచివాలయాల భవనాలు మాత్రం పూర్తయ్యాయి. మిగిలిన ప్రాంతాల్లో అసంపూర్తిగా కొట్టుమిట్టాడుతున్నాయి. కోవూరులోని శాంతి నగర్ 6వ వీధిలో 2019 డిసెంబర్ 24వ తేదిన అప్పటి ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి 40 లక్షల వ్యయంతో ఈ సచివాలయాలకు శంకుస్థాపన చేశారు. అయితే పనులు పొందిన కాంట్రాక్టర్లు మాత్రం కోవూరు పంచాయతీ పరిధిలోని 2 ప్రాంతాల్లో మాత్రం సగం నిర్మాణాలు చేపట్టి అసంపూర్తిగా వదిలేశారు.

**- మందుబాబులకు నిలయం** కోవూరు పంచాయతీ పరిధిలో శాంతినగర్ 6వ వీధి , తాలూకా కార్యాలయ ప్రాంగణంలోని వాటర్ ట్యాంక్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఈ గ్రామ సచివాలయ అసంపూర్తి భవనాలు మందుబాబులకు, అసాంఘిక కార్యక్రమాలు చేసే వారికి నిలయాలుగా మారిపోయాయి. గత రెండు సంవత్సరాలుగా ఈ భవన నిర్మాణాలు అసంపూర్తిగా ఉండడంతో అవి ఎన్నేళ్లకు పూర్తవుతాయో అని గ్రామస్తులు వాపోతున్నారు. 6వ వీధిలో నిర్మాణంలో ఉన్న గ్రామ సచివాలయంలో సిమెంట్ బస్తాలు గడ్డ కట్టి దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీరాజ్ అధికారులు చొరవ తీసుకుని ఈ భవన నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## డ్రాగ్స్‌మాయలో పడి విద్యార్థులు భవిష్యత్తు నాశనం చేసుకోకండి

### సిఐ,కమీషనర్, తహసిల్దారు, ఎంపిడిఒ ,ఎస్ఐ





**బుచ్చి ఏప్రిల్ 27 ప్రభాతవార్త** విద్యార్థులు డ్రాగ్స్ మాయలోపడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని బుచ్చిరెడ్డిపాళెం సిఐ శ్రీనివాసులురెడ్డి, కమీషనర్ బాలకృష్ణా, తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ శ్రీహరి,ఎస్ఐ సంతోష్‌రెడ్డి యువతను ఉద్దేశించి హితవు చెప్పారు.బుచ్చిరెడ్డిపాళెంలో ధనుష్ మొబైల్ అండ్ ఎలక్ట్రానిక్స్ అధినేత పచ్చా కళ్యాణ్ ఆధ్వర్యంలో ,ఐ లవ్ బుచ్చిరెడ్డిపాళెం వారి నేతృత్వంలో జరిగినే 2 కెరన్ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్నా సందర్భంగా వారు మాట్లాడుతు 2 రన్ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు.బుచ్చిరెడ్డిపాళెం స్పోర్ట్స్ కు సంబందించి ఎటువంటి కార్యక్రమాలు పెట్టిన యువత బాగా పాల్గొంటారని అతిధులు అభినందించారు. బుచ్చిరెడ్డిపాళెంలో ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు దొడ్ల కోదండరామిరెడ్డి లాంటి దాతలు కూడా ఉన్నారని ప్రశంసించారు. యువత ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు వెళ్లాని వారు సూచించారు. మత్తుపదార్దాలు,డ్రగ్స్‌కు బానిసలైతే జీవితం నాశనం అవుతుందని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వచ్చే మంచిని మాత్రమే తీసుకోవాలని చెడును వదలి వేయాలని అన్నారు. యువకులు తెలిసి తెలియక తప్పుచేసి కేసులలో ఇరుక్కుంటే జీవితం ఖండమని అన్నారు. స్వామి వివేకానందలాంటి మహానీయులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వచ్చి ఉజ్వలభవిష్యత్తు సాధించాలని అన్నారు.ఇటువంటి మంచి కార్యక్రమాన్నినిర్వహించిన ధనుష్ మొబైల్ అదినేతను ఈ సందర్భంగా శాలువా కప్పి సత్కరించారు. యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.

## దామిశెట్టి చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**కావలి, ఏప్రిల్27 ప్రభాతవార్త** ఇటీవల మృతిచెందిన డిబియస్ కళాశాల ఛైర్మన్, పారిశ్రామికవేత్త దామిశెట్టి శ్రీనివాసులునాయుడు చిత్రపటానికి పూలమాలవేసి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి నివాళులర్పించారు. ఆదివారం టిడిపి నేతలతో ఎమ్మెల్యే దగుమాటి దామిశెట్టి నివాసానికి వెళ్లారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. దామిశెట్టి కుటుంబసభ్యులతో కొద్దిసేపు మాట్లాడారు. ఎమ్మెల్యే వెంట టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, టిడిపి లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోట్లూరి శ్రీనివాసులు, కావలి నియోజకవర్గ లీగల్ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుశీల నేత్రాలయ ఉచిత కంటి వైద్యశిబిరానికి అనూహ్యస్పందన





**బుచ్చి ఏప్రిల్ 27 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని రామకృష్ణానగర్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద రాష్ట్ర చేనేత శాఖ డైరక్టర్ తాళ్ళస్వామి 17 వవార్డు కౌన్సిలర్ వైష్ణవి ఆద్వ ర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. సుశీల నేత్రా లయం డాక్టర్లు ఈ శిబిరాన్ని నిర్వహించారు. పట్టణంలోని ప్రజలు కంటి పరీక్షలు చేయించుకునేందుకు పెద్ద ఎత్తున తరలివ చ్చారు. సుశీల నేత్రాలయ చైర్మన్ పి.సుధాకర్ రావు మీడియాతో మాట్లాడుతు బుచ్చిపట్టణంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయ డం ఆనందంగా ఉందని అన్నారు.ఈ వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన తాళ్ళ నరసింహస్వామికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా తాళ్ళ నరసింహస్వామిని సన్మానించారు. వచ్చిన రోగుకులకు కంటి వైద్యపరీక్షలు నిర్వహించి వారికి ఆరోగ్య సూచనలు తెలిపారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి తమ వాహనంలోనే ఆసుపత్రికి తీసుకొని వెళ్ళి ఉచిత ఆపరేషన్లు చేయిస్తామన్నారు. అనంతరం తాళ్ళస్వామి మాట్లాడుతు సుశీల నేత్రాలయం కర్నూలు,నెల్లూరు పట్టణంలో మంచి పేరున్న వైద్యశాల అని ఆయన ప్రశంసించారు. పేదలకు కంటి వైద్యపరీక్షలు చేయించాలన్న మంచి సంకల్పంతో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సుశీల నేత్రాలయ చైర్మన్ డాక్టర్ సుధాకర్‌కి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.సుమారు 2 వందల మందికి వైద్య పరీక్షలు నిర్వ హించారు. టిడిపి పట్టణ అధ్యక్షులు ఎం.వి శేషయ్య, బిజెపి నాయకులు కాసా శ్రీనివాసులు, రామిశెట్టి రమణమ్మ, వింజం రామానాయుడు, దొడ్ల కోదండరామిరెడ్డి , దుగ్గిశెట్టి హరి, శ్రీకాంత్, సుభాహాని, సందాని,చెంబేటి ప్రసాద్, అంజయ్య, వెంకటస్వామి, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## నీట్‌లో 69 వ ర్యాంకు సాధించిన డాక్టర్ షాహుల్ హామీద్‌కు సన్మానం



**బుచ్చి ఏప్రిల్ 27 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీకి చెందిన డాక్టర్ షేక్ షాహుల్ హామీద్ దేశవ్యాప్తంగా సూపర్ స్పెషలిటీ ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్షలలో సత్తా చాటారు. శుక్రవారం విడుదలైన ఫలితాలలో జాతీయస్థాయిలో 69వర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెం పట్టణ వైసిపి అధ్యక్షులు మాజీ వైస్ ఛైర్మన్ షాహుల్,డాక్టర్ షాహుల్‌ని శాలువాతో సత్క రించారు. పుష్పగుచ్చం ఇచ్చి అభినందించారు. అనంతరం ముస్లీం మత పెద్దలు ముఫ్తీ అబ్దుల్ హయూమ్ ఖాస్మీ ప్రత్యేక ప్రార్దనలు చేసి డాక్టర్ షాహుల్ హామీద్ కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు షాహుల్ మాట్లాడుతు బుచ్చి పట్టణానికి చెందిన దిలీప్ మైమున దంపతుల తనీయుడు షాహుల్ హామీద్ సూపర్ స్పెషల్‌టీ ప్రవేశానికి నీట్ ప్రవేశ పరీక్షలలో సత్తా చాటడం అభినందనీయమన్నారు. షాహుల్ హామీద్ నీట్ పరీక్షలలో ఆల్ ఇండియా 69వ ర్యాంకు సాధించడం ముస్లీం సమాజానికి గర్వకారణం అన్నారు. షాహుల్ హామీద్‌ను ఆదర్శంగా తీసుకొని ముస్లీం యువత విద్య వ్యవస్థలకు ముందుకు సాగాలని కోరారు. అనంతరం డాక్టర్ షాహుల్ హామీద్ మాట్లాడుతు తన ఘన విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహమే కారణమన్నారు. జీవితాంతం వారికి రుణపడి ఉంటానని తెలిపారు. తల్లిదండ్రులు షాహుల్ హామీదులను శాలువాలతో సత్కరించి స్వీట్స్ పంచి పెట్టారు. అనంతరం నెల్లూరు ముస్లీం అడ్వికేట్ అసోసియేషన్ సభ్యులు షామీర్,సలీం వినయ్,తోపాటు డాక్టర్ జావీద్ మైనార్టీ సోదరులు, షపి నూర్‌బాషా,మండలాధ్యక్షులు మౌలాలి,పలువురు హుషాల్ హామీద్‌ను అభినందించారు.

## వైసిపి ప్రతాప్‌రెడ్డి పాలనలో అరాచకాలు, కేసులు, కూలదోయడాలు..!

### టిడిపి కూటమి పాలనపై విమర్శలు చేయడం బాధ్యతారాహిత్యం

### ఎమ్మెల్సీ బీద రవిచంద్ర



**కావలి, ఏప్రిల్27 ప్రభాతవార్త** కావలిలో గత వైసిపిపాలనలో రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఐదేళ్లపాటు అరాచకాలు, కేసులు, కూలదోయడాలు తప్ప అభివృద్ధి అంటూ ఏమీ లేదని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. టిడిపి కూటమిపాలనపై ప్రతాప్‌రెడ్డి విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని బీదరవిచంద్ర మండిపడ్డారు. కావలి మినీస్టేడియంలో ఆదివారం జరిగిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిలు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడారు. వైసిపి అరాచక పాలనలో రాష్ట్రంలో లేనివిధంగా "సేవ్ కావలి... కావలిని కాపాడుకుందాం" అన్న నినాదంతో ఆ నాడు కాంగ్రెస్‌పార్టీ, సిపిఐ, సిపిఎం, పిడియస్‌యు, ప్రజాసంఘాల నేతలు ఉద్యమాలుచేశారు. ఒక్క కావలి నియోజకవర్గానికే పరిమితం కాకుండా, రాష్ట్ర చరిత్రలో వైసిపి పాలన అరాచకాన్ని కావలిలో ఎత్తిచూపించారన్నారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టించారన్నారు. ఎన్‌టిఆర్ విగ్రహాన్ని కూలదోశారన్నారు. నారా లోకేష్ శంకుస్థాపన చేసిన అమృతపథకం పైలాన్ ధ్వంసం చేశారన్నారు. అరాచకాలు సృష్టించారన్నారు. ప్రతాప్‌రెడ్డి పాలనలో కూలదోయడాలు, దాడులు, అరాచకాలు, కేసులతోనే ఐదేళ్ల సరిపోయిందన్నారు. ఇప్పుడు కావలిలో పోలీసురాజ్యం సాగుతుందని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అనడం హాస్యాస్పదంగా ఉంద న్నారు. ఎమ్మెల్యే తన ఇంటికి రోడ్డువేసుకున్నాడని పదేపదే చెప్పడం ఏమిటన్నారు. వైసిపి పాలనలో ప్రతాప్‌రెడ్డి ఇంటిముందు మురుగునీరు పారుతుంటే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తన స్వీయనిధులతో కంకరవేసి రోడ్డును అభివృద్ధి చేసింది ఎవరన్నారు. నీకు చేతకాకపోతే దగుమాటి మీ ఇంటిముందు రోడ్డువేయించిన సంగతి మరిచిపోయి మాట్లాడితే ఎలా అన్నారు. తుమ్మలపెంట రోడ్డుకోసం ప్రజలు ఉద్యమాలు చేపట్టడం మరిచిపోయావా... అంటూ ఆయన ప్రతాప్‌రెడ్డిని ప్రశ్నించారు. ఎన్నికల్లో దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఏమిచెప్పాడో పదినెలల్లో చేసిచూపించారన్నారు. కావలిని కనకపట్నం చేసేందుకు తామంతా పాటుపడతామన్నారు. దళిత యువకుడు కరుణాకర్‌ను పొట్టనపెట్టుకున్నది ఎవరని రవిచంద్ర ప్రశ్నించారు. ప్రతాప్‌రెడ్డి చేసిన అరాచకాలు అంతాఇంతా కాదన్నారు. నేడు కావలిలో అడుగుపెట్టేందుకు వైసిపి నేతలు గడగడలాడుతున్నారని బీద గుర్తుచేశారు. ఎమ్మెల్యే దగుమాటి తనకు కలక్షన్లు వద్దని, అభివృద్ధే ముద్దంటూ పాలన సాగిస్తున్నాడని బీద కితాబిచ్చారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి ఎంపి వేమిరెడ్డి పూర్తిస్థాయిలో సహకరించాలని బ్రహ్మంగారు చెప్పినట్లు కావలిని కనకపట్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టిడిపి, బిజెపి, జనసేన నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** కోవూరు ఆర్అండ్‌బీ సబ్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి అనుమతులు, ప్రతిపాదనలు తయారు కావడం జరిగిందని ఆర్అండ్‌బీ డీఈ వేణుగోపాల్‌అన్నారు. కోవూరులోని ఆర్అండ్‌బీ డీఈ కార్యాలయంలో ఆదివారం ఆయ న మాట్లాడుతూ కోవూరులోని ఇనమడుగు సెంటర్ నుంచి ఊటుకూరు వరకు 350 లక్షలతో రోడ్డు నిర్మాణానికి మంజూరు కావడం జరిగిందన్నారు. అదేవిధంగా ఊటు కూరు నుంచి పల్లిపాలెం రోడ్డు వనకు 150 లక్షలతో ప్రతిపాదనలు తయారు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా కోవూరు మండలం ఇనమడుగు పంచాయతీ పరిధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం నిర్మాణానికి 195 లక్షలతో మంజూరు కావడం జరిగిందన్నారు. ఊటుకూరు ప్రాంతంలో లోలెవల్ కాజ్‌వే నూతన నిర్మాణానికి గానూ 100 లక్షలతో పనులు మంజూరు కావడం జరిగిందన్నారు. చేపట్టే పనుల్లో తప్పనిసరిగా ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. అదేవిధంగా కోవూరు ఆర్అండ్‌బీ సబ్ డివిజన్ పరిధిలోని 8 సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మరమ్మతు పనులు కొనసాగుతున్నాయన్నారు. ఆయా మండలాల్లో ఉన్న ఏఈలు నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈలు చంద్రశేఖర్, నాగరాజు, ఉన్నారు.